RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
గురువారం 30 ఏప్రిల్ 2026
quicktodaynews.com


# పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ పెబ్బేర్ ప్రభంజనం

## 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా స్థాయిలో రికార్డ్

**పెబ్బేర్, ఎప్రిల్29 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ లో ఈరోజు ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణతతో జిల్లా స్థాయిలో రికార్డ్ సృష్టించారు. ఈ సంవత్సరం 96 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో రాయగా 96 మంది ఉత్తీర్ణులయ్యారు. పూరు హర్షిత 577 మార్కులతో జిల్లా స్థాయిలో అత్యున్నత ర్యాంక్ ను సాధించారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించారు. మెహనాజ్ 535 మార్కులు పూరు భార్గవి 534 మార్కులు, బి.శ్రీజ 531 మార్కులు, జి హర్షిత 529 మార్కులు కె.పూజ 528 మార్కులు, బి హర్షిత 525 మార్కులు, బి కావ్యామృత 520 మార్కులు సుమేరా తస్లీమ్ 514 మార్కులు సాధించారు. బి హర్షిత ఇంగ్లీషులో 100కు 100 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు 100% ఫలితాలతో అత్యధికంగా 577 మార్కులు సాధించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ ఫలితాలను సాధించడానికి సహకరించిన అధ్యాపక బృందానికి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.


పూరు హర్షిత
577/600


మెహనాజ్
535/600


పూరు భార్గవి
534/600


బి.శ్రీజ
531/600

### మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో

# ఉచిత త్రాగునీటి పంపిణీ కేంద్రం ప్రారంభం

**- ముఖ్య అతిథిగా జనగాం డీసీపీ శ్రీ రాజమహేంద్ర నాయక్**

**జనగామ, ఏప్రిల్ 29(క్విక్ టుడే న్యూస్):** మార్వాడి యువ మంచ్, జనగాం శాఖ, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత త్రాగునీటి పంపిణీ కేంద్రం (నీటి ప్యావు) ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగాం డీసీపీ శ్రీ రాజా మహేంద్ర నాయక్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు, స్థానిక నాయకులు, సంస్థ సభ్యులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మార్వాడి యువ మంచ్ సభ్యులు మాట్లాడుతూ, సమాజ సేవే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని అతిథులకు, సభ్యులకు మరియు దాతలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




